క్లుప్తంగా

ఘనంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం


సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పీఆర్ ఎఈ లక్ష్మారెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు తేజోరాం, ఎంపీటీసీ మద్ది పద్మ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ షరీఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

మఠంపల్లి : ఎమ్మార్పీఎస్ మఠంపల్లి మండల అధ్యక్షుడిగా కస్తాల వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. బుధవారం మఠంపల్లిలో జరిగిన ఎమ్మార్పీఎస్ కమిటీ సమావేశంలో ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిలక దేవభిక్షం వెంకటేశ్వర్లుకు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు ఆరోను, నాయకలు కిష్టయ్య, సైదులు, ముక్కంటి, వెంకయ్య, సతీష్, తిరుపతయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ


పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న ఎస్ఐ

చిలుకూరు : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని చిలుకూరు ఎస్ఐ రాంబాబు అన్నారు. బుధవారం చిలుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అయోష ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని ఆయన అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షుడు ఇమ్రాన్, సభ్యులు షరీఫ్, పాషా, గుండు వీరబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌ను కలిసిన జుట్టుకొండ సత్యనారాయణ


మంత్రి ఉత్తమ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జుట్టుకొండ సత్యనారాయణ

గరిడేపల్లి : మండలంలోని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన జుట్టుకొండ సత్యనారాయణ బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిశారు. తన ఎన్నికకు సహకరించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టాలని మంత్రికి వినతి

చిలుకూరు : మండలంలోని కొండాపురం ముక్యాల కాలువపై నూతన వంతెన నిర్మాణం, గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుతో పాటు రోడ్డు నిర్మించాలని సీపీఎం సీనియర్ నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వరరావు కోరారు. ఈమేరకు బుధవారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. గ్రామ సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో భవిష్యత్ తరాలకు ఆరోగ్యం

నడిగూడెం : ప్రస్తుతం మనతో పాటు, భవిష్యత్ తరాలు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ ప్రతినిధి ఎం.రజిని కోరారు. బుధవారం మండల పరిధిలోని రత్నవరం, తెల్లబల్లి గ్రామాల్లో ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సహజ సిద్ధంగా లభించే వనరులతో భూసారం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో రత్నవరం గ్రామ మాజీ సర్పంచ్ రామిని విజయ్‌వర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నలమాద నారాయణరావు, రామిని రామిరెడ్డి, కన్నెబోయిన శ్రీనివాస్, కన్నెబోయిన రామారావు, కొల్లు భుజంగరావు, చుక్కా బాబూరావు, నాగయ్య, నాగేశ్వరరావు, కృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సర్వే

గరిడేపల్లి : హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం 1, 2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం కొనసాగుతోంది. బుధవారం రాయినిగూడెం, కాల్వపల్లి గ్రామాల్లో విద్య, ఉపాధి లేని యువతపై సర్వే నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రక్త వర్గాల గుర్తింపు చేపట్టారు. ఎన్ఎస్ఎస్ విభాగ అధికారులు శ్రీనివాసరావు, డాక్టర్ నగేష్, ఎన్ఎస్ఎస్ వలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు. భూగర్భజలాలు పూర్తిగా అడుగంటిపోవడంతో నీటి సమస్య తలెత్తుతున్నందున మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కౌన్సిలర్ కొదమగుండ్ల సరిత మాట్లాడుతూ విద్యుత్ లైన్లకు చెట్లు తాకకుండా తొలగించి విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. కౌన్సిలర్ కొణతం చిన వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ శాంతినగర్ నుంచి కమలానగర్ వరకు గల రోడ్డుపై గుంతలను పూడ్చాలని కోరారు. కౌన్సిలర్ బాషా మాట్లాడుతూ మిషన్ భగీరథ ట్యాంకులకు నీరు సరఫరా కావడం లేదని, విద్యుత్ బిల్లులు కూడా ఆలస్యంగా కొడుతుండడంతో వినియోగదారులకు అధిక బిల్లులు వస్తున్నాయన్నారు. పదవ వార్డులో తాగునీటి బోర్లు వేయాలని, వాటర్ ట్యాంకుల ద్వారా వార్డుకు నీటి సరఫరా చేయాలని ఆ వార్డు కౌన్సిలర్ కోరారు. కాగా, మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో రూ.19 లక్షలతో చేపట్టనున్న పనులకు సభ్యులు ఆమోదం తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరితసైదిరెడ్డి, కమిషనర్ సైదిరెడ్డి, కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, రణపంగ నాగయ్య, షహనాజ్, బాణోతు లలిత, సుగుణమ్మ, తాళ్లూరి సాయి, సులోచన, నాగవేణి, నాగయ్య ఉన్నారు.


నేరేడుచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్


హుజూర్‌నగర్‌రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

తాగు నీటి సమస్య పరిష్కారానికి సమీక్ష

మోతె : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం తాగునీటి సమస్య పరిష్కారం కోసం అధికారులతో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ హరిసింగ్ నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి వనరుల గురించి గ్రామాల ప్రత్యేకధికారులను, పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ సంఘమిత్ర, డీటీ సూరయ్య, ప్రత్యేక అధికారులు, డీఈలు, ఏఈలు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా చూడాలి

మునగాల : వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ ఎలక బిందు కోరారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో తాగునీటి ఎద్దడి సమస్యపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గిపోవడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తుతున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ కె.రమేష్ దీన్‌దయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సీహెచ్.దేవభిక్షం, ఏఈ డి.నాగులు, మిషన్ భగీరథ రుత్విక్, మండల పంచాయతీ అధికారి ఎన్.భూపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

నడిగూడెం : ప్రస్తుత వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఎస్‌డి.ఇమామ్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పైపులైన్ లీకేజీలకు, చేతి పంపులకు మరమ్మతులు తక్షణమే చేయించాలని ఆదేశించారు. తహసీల్దార్ హేమామాలిని, ఏఈలు ఇర్ఫాన్, అనిల్‌నాయక్, కార్యదర్శులు, పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు చూడాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీడీఓ లావణ్యతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులకు ఉపాధి హామీ పని కల్పించాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మండల వైద్యాధికారిణి డాక్టర్ పుష్పలత, ఎంపీటీసీలు గోపిరెడ్డి, వెంకటేశ్వర్లు, వల్లభనేని విజ లయలక్ష్మి, కాశమ్మ, రాజారావు, సూపరింటెండెంట్ నర్సిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి శ్యాంసుందర్‌రావు

కోదాడరూరల్ : ఈ నెల 16న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా చూడాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శ్యాంసుందర్ అన్నారు. బుధవారం స్థానిక కోర్టు హాల్‌లో న్యాయవాదులు, పోలీసు అధికారులతో లోక్ అదాలత్‌పై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సివిల్ కేసులతో పాటు రాజీ పడదగిన చెక్ బౌన్స్, బ్యాంకు వంటి కేసులు రాజీ అయ్యే విధంగా కృషిచేయాలన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాసనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి శరత్‌బాబు, మంద వెంకటేశ్వర్లు, నాళం రాజన్న, ఉయ్యాల నర్సయ్య, కోదండపాణి, పోలీసు అధికారులు ఉన్నారు.

సోమప్ప ఆలయ నూతన పాలక మండలి నియామకం


ఆలయ చైర్మన్ చిత్తలూరి సత్యనారాయణ

నేరేడుచర్ల : రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నేరేడుచర్ల మండలంలోని సోమారం గ్రామ పంచాయతీ పరిధిలోని సోమప్ప దేవాలయం నూతన పాలక మండలిని నియమిస్తూ బుధవారం దేవాదాయ, ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ చైర్మన్‌గా నేరేడుచర్లకు చెందిన చిత్తలూరి సత్యనారాయణ, వైస్ చైర్మన్‌గా లోడంగి లక్ష్మయ్య, సభ్యులుగా మాలోతు బాలమణి, పయిడిమర్రి సోములు, పెండెం సైదులు, ఆలయ పూజారిగా ఇరువంటి శ్రీనివాసశాస్త్రిలను నియమించారు.

గంజాయి సేవిస్తే కఠిన చర్యలు


యువకులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్ : గంజాయి విక్రయించినా, సేవించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ జి.చరమందరాజు అన్నారు. హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో గంజాయి సేవించే వ్యక్తులకు పట్టణంలోని స్టేషన్ ఆవరణలో బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి సేవించే అలవాటు మానుకోవాలని సూచించారు. కష్టపడి ఉన్నత లక్ష్యం సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అక్రమంగా ఇసుక, పీడీఎస్ బియ్యం రవాణా చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్కిల్‌లోని ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై ఆర్థికభారం మోపుతున్న ప్రభుత్వం



హుజూర్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం మోపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌ను వాడుకుంటోందని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా బుధవారం హుజూర్‌నగర్‌లో నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పథకాలకు ఆనాడు అడ్డు చెప్పి ఇప్పుడు అదే పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఎన్నికల ముందు ప్రస్తుత మంత్రి మండలిలో ఉన్న మంత్రులు నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అని చెప్పి ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని నాయకులు చెప్పిన మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి సహకరించాలి

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో గల రెడ్డి నిత్యాన్నదాన సత్రం కమిటీ సర్వసభ్య సమావేశం బుధవారం అన్నదాన సత్రంలో జరిగింది. ఈ సందర్భంగా సత్రంలోని రెండు గదులలో ఏసీ పెట్టించుట, ఆరు గదులను రీమోడలింగ్ చేయుటకు తీర్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్రం కమిటీ అధ్యక్షుడు సాముల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ సత్రం అభివృద్ధికి రెండు తెలుగు రాష్ట్రాల రెడ్డి కులస్తులు సహకరించాలని కోరారు. సమావేశంలో సభ్యులు నాగిరెడ్డి, వెంకటరెడ్డి, శంబిరెడ్డి, చౌదరిరెడ్డి, అనితారెడ్డి, ప్రసాద్ రెడ్డి, శివారెడ్డి, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ మహిళలకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం

హుజూర్‌నగర్ : భారతీయ మహిళలకు ప్రపంచవ్యాప్తంగా గౌరవం ఉందని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ అంబ్లక నరేష్‌గౌడ్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన నారీ శక్తివందన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత శక్తివందన్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ప్రసంగాన్ని మహిళలు వర్చువల్‌గా వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన వీరబాబు, కుక్కడపు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి, మండల అధ్యక్షుడు కుందూరు కోటిరెడ్డి, కీత శ్రీనివాస్, పార్ధనబోయిన విజయ్, జి.విజయ భాస్కర్‌రెడ్డి, యల్లయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


స్వపరిపాలన వేడుకలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

మునగాల : మండలంలోని కొక్కిరేణిలో గల బిక్కసాని వీరయ్య, కాంతమ్మ మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, ధనలక్ష్మి, ఆయా చిన్నమ్మ, భద్రమ్మ పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న నాలుగు టిప్పర్లు సీజ్

నడిగూడెం : అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న నాలుగు టిప్పర్లను సీజ్ చేసినట్లు నడిగూడెం తహసీల్దార్ హేమామాలిని తెలిపారు. నడిగూడెం మండల పరిధిలోని రామాపురం రెవెన్యూ గ్రామం 190 సర్వే భూములలో బుధవారం అక్రమంగా మట్టిని తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం నాలుగు టిప్పర్లను పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగా ఎస్ఐ అజయ్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి


మునగాల : తహసీల్దార్, సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

చిలుకూరు : నిబంధనల ప్రకారం ధరణి సమస్యలను పరిష్కరించాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. బుధవారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయంలో ధరణిపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ, ఎంపీ ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, సీనియర్ అసిస్టెంట్ శైలజ, ఆర్ఐలు మంజుల, సీతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ధరణిపై సమీక్ష సమావేశం

మునగాల : పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సూర్యనారాయణ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధరణిపై తహసీల్దార్ ఆంజనేయులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐలు రాధారెడ్డి, రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామ పంచాయతీ పరిధిలోని పదవ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ నుంచి మంజూరైన రూ.ఐదు లక్షల నిధులతో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను బుధవారం వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఎం పార్టీల నాయకులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి బాలకృష్ణ, కొండమీది గుర్వయ్య, కోట వెంకటేశ్వర్లు, మాతంగి విజయ్‌కుమార్, జిల్లేపల్లి వెంకటేష్, సాంపంగు గోపి పాల్గొన్నారు.

ప్రజాపాలన సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి


మునగాల : ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ బిందు

మునగాల : ప్రజాపాలన సేవా కేంద్రాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఎలక బిందు కోరారు. బుధవారం మునగాలలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ఆమె సందర్శించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీరో విద్యుత్ బిల్లు రాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె.రమేష్ దీన్‌దయాళ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో అర్హుల నుంచి తహసీల్దార్ ధృవకుమార్, ఎంపీడీఓ గిరిబాబులు మంగళవారం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాస్ సబ్సిడీ, జీరో కరెంట్ బిల్లులు రాని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రతాప్‌సింగ్, సీనియర్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, టైపిస్టు పద్మజ, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి


పాలకవీడు : వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు

పాలకవీడు : రైతు నేస్తం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. బుధవారం మండలంలోని గుడుగుంట్లపాలెం గ్రామంలోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ సేవలను ఆయన ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ సాగు విధానాలపై రైతులు సంబంధిత శాస్త్రవేతలతో నేరుగా మాట్లాడి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ సంధ్యారాణి, ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీఓ దయాకర్, ఎంపీటీసీలు దొంగల వెంకటయ్య, ఉపేందర్, గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారులు, ఏఈఓలు, హార్టికల్చర్, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

కాపుగల్లులో..

కోదాడరూరల్ : రైతు వేదికల ద్వారా రైతులకు సూచనలు ఇచ్చేందుకు రైతు నేస్తం కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా బుధవారం ప్రారంభించారు. మండలంలోని కాపుగల్లులో అధికారులు, ప్రజాప్రతినిధులు వర్చువల్‌గా వీక్షించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి కిషన్, ఏడీఏ రాజగోపాల్, ఎంపీపీ మల్లెల రాణి, పశువైద్యాధికారి అనిల్, ఎంపీడీఓ రాంచందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్‌లు నంబూరి సూర్యం, ఓరుగంటి శ్రీనివారెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ పాండురంగారావు, ఏఓ పి.రజిని, ఏఓలు, ఏఈఓలు, తదితరులు ఉన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని రామలక్ష్మీపురంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ 13వ వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అన్నెం చిన్నవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కొండపల్లి శేషగిరిరావు, కొప్పుల వెంకటరెడ్డి, కన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పాపిరెడ్డి, సుభాష్‌రెడ్డి, నరసింహారెడ్డి, కోటిరెడ్డి, సాగర్‌రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, బ్రహ్మం, సురేందర్‌రెడ్డి ఉన్నారు.

మట్టపల్లిలో నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని బుధవారం అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

సమాజంలో మహిళల పాత్ర కీలకం



శ్రామిక మహిళలను సన్మానిస్తున్న కార్మిక సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : సమాజంలో మహిళల పాత్ర కీలకమని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హుజూర్‌నగర్‌లోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో సీనియర్ శ్రామిక మహిళలు ఉప్పతల్ల వీరమ్మ, నకిరేకంటి సుగుణ, వేముల మల్లేశ్వరి, కొరివి సుజాత, ఎస్.వెంకట నారాయణమ్మలను ఘనంగా సన్మానించారు. సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శీలం వేణు, పిల్లలమర్రి వెంకన్న, పల్లపు రామకృష్ణ, రామకృష్ణ, నాగేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

నేటి నుంచి తొగర్రాయిలో మహాశివరాత్రి వేడుకలు


కరపత్రం ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

కోదాడరూరల్ : మండలంలోని తొగర్రాయిలో గల భ్రమరాంబిక సమేత శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం నుంచి ఈ నెల 11వ తేదీ వరకు మహాశివరాత్రి వేడుకలు జరగనున్నాయి. బుధవారం ఆలయంలో వేడుకలకు సంబంధించిన కరపత్రాలను నిర్వాహకులు ఆవిష్కరించి మాట్లాడారు. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యాదా శ్రీనివాసరావు, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, సురేష్, ప్రభాకర్‌రావు, చిన్న వేలాద్రి, మధు, సింగరయ్య ఉన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవాలు ప్రారంభం

మునగాల : మండల కేంద్రంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో 46వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్వామివారి కల్యాణ మహోత్సవాలను స్థానిక పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు బాణాల లక్ష్మణాచార్యులు.. గణపతి పూజ, పుణ్యావచనం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల సత్యనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, ప్రధాన కార్యదర్శి ముత్యాల కృష్ణమాచారి, ఎంపీటీసీ సభ్యురాలు ఉప్పల రజిత దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని ఫిర్యాదు !

కోదాడ : పట్టణంలోని ఓ పరీక్ష కేంద్రంలో నిర్వాహకులే తమ వారి కోసం మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని, దీనిపై విచారణ జరపాలని కొందరు ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. వివరాలు.. కోదాడలో ఈ ఏడాది ప్రారంభించిన ఓ ప్రైవేటు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సతీమణి కోదాడలోని ఓ పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా వ్యవహరిస్తున్నారు. అయితే భర్త ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ప్రైవేట్ కళాశాలకు చెందిన 20 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు ఆమె చీఫ్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న సెంటర్‌లో పరీక్ష రాస్తున్నట్లు సమాచారం. అయితే వీరి కోసం సదరు సెంటర్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఇతర కళాశాలల విద్యార్థులు ఇదేమిటని ప్రశ్నించినట్లు తెలిసింది. దీంతో పాస్ మార్కుల వరకు అందరూ చూసి రాసుకోవాలని ఆమె చెప్పినట్లు విద్యార్థులు బయటకు వచ్చి చెప్పడంతో ఇతర కళాశాలల నిర్వాహకులు బోర్డు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా కోదాడలో నిర్వహించాల్సిన సదరు కళాశాలను మునగాల మండల పరిధిలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని వారు ఆ ఫిర్యాదులో పేర్కొనట్లు తెలుస్తోంది. దీనిపై జిల్లా అధికారులు కూడా చూసిచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు అంటున్నారు.

బడెం బావి పూడికతీత


హరిజనవాడలో బడెం బావి పూడిక తీయిస్తున్న ఎంపీటీసీ, కార్యదర్శి

చిలుకూరు : చిలుకూరులోని హరిజనవాడలో గల పురాతన బడెం బావి ఎండిపోవడంతో బుధవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బావిలో పూడికతీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ వడ్డేపల్లి కళ్యాణికోటేష్ మాట్లాడుతూ హరిజనవాడలో తాగునీటి సమస్య లేకుండా చూస్తామని అన్నారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీఫ్‌ఫుద్దీన్, ధర్మయ్యగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ చైర్లు అందజేత

నేరేడుచర్ల : మండలంలోని మేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు బుధవారం పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు రూ. 23 వేల విలువ గల స్టడీ చైర్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, సంధ్య, సాయితేజ తదితరులు ఉన్నారు.


స్టడీ చైర్లు అందజేస్తున్న దొంగరి వెంకటేశ్వర్లు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బల్లాలు ఏర్పాటు


బల్లాలు ఏర్పాటు చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని సూర్యాపేట బస్ స్టాప్, విద్యానగర్, శివాజీనగర్‌లో గల ప్రధాన కూడళ్లలో ప్రజల సౌకర్యార్థం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ. 20 వేల విలువ గల సిమెంటు బల్లాలను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు, పీఏసీఎస్ చైర్మన్ దొండపాటి అప్పిరెడ్డి, సైదులు, శివాజీనగర్ ఉద్యోగులు లక్ష్మయ్య, ఇంజమూరి సోమశంకర్, ఇంజమూరి సైదులు, శ్రీకాంత్, సైదులు తదితరుల సహకారంతో బల్లాలు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, మాజీ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గుండా సత్యనారాయణ, గంట రంగారెడ్డి, కళ్యాణి, కృష్ణప్రసాద్, నగేష్ తదితరులు ఉన్నారు.